www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
సోమవారం | 17 | ఆగస్టు | 2026 | పేజీలు: 08



# నైపుణ్యంతోనే యువతకు భవిత

**అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లతో యువతకు నైపుణ్య శిక్షణ.. మెరుగైన ఉద్యోగ అవకాశాలు**

**మారుమూల ప్రాంతాల యువతకు సైతం ఆధునిక సాంకేతిక విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**మంత్రి జి. వివేక్ వెంకటస్వామి**





**మహబూబ్‌నగర్, అక్షిత బ్యూరో :** మారుమూల ప్రాంతాల్లోని యువతకు సైతం ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటిసి) ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీస్, గనులు, భూగర్భ శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలం పల్లమడి గ్రామంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధునిక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగానే యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పల్లమడి ప్రాంతానికి త్వరలో బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతానికి రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, తద్వారా చుట్టుపక్కల గ్రామాల యువత కూడా ఏటిసి కేంద్రానికి చేరుకుని నైపుణ్య శిక్షణ పొందే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు మారుమూల ప్రాంతాలకు చేరినప్పుడే అక్కడి ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అన్నారు. నిర్మాణ ..మిగతా 2లో



# మిల్లులపై కొరవడిన నిఘా?

**లెక్కల్లో చాలా తేడా?.. మిల్లుల ఇష్టారాజ్యం!**

**పక్కదారి పట్టిస్తున్న ధాన్యం !!**

**ప్రభుత్వ ధాన్యం.. సీఎంఆర్ బియ్యం**

**లెక్కల్లో పారదర్శకత ఏది?**

**నిజామాబాద్ జిల్లాలో మిల్లుల వారీగా నిల్వలు, బకాయిలు, సీఎంఆర్ సరఫరాపై సమగ్ర తనిఖీలు చేయాలి**

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి:** రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)గా మార్చి తిరిగి ప్రభుత్వానికి అప్పగించాల్సిన బాధ్యత రైస్ మిల్లులపై ఉంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా సీఎంఆర్ వ్యవహారంలో భారీ మొత్తంలో అవకతవకలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలోని రైస్ మిల్లుల వ్యవహారాలపై కూడా సమగ్ర తనిఖీలు ..మిగతా 2లో

# నాణ్యమైన విద్య మెరుగైన భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**





**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో :** ప్రభుత్వ విద్యాసంస్థల లో చదువుతున్న విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ఆదివారం జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న భోజన సదుపాయాలు, విద్యా బోధన, వసతి, పరిసరాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ..మిగతా 2లో

# నేటి నుంచి మండల స్థాయిలోనూ "ప్రజావాణి"

**ప్రతి సోమవారం ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహణ**

**జిల్లా, రెవెన్యూ డివిజన్ స్థాయిలలో ప్రజావాణి యథావిధిగా కొనసాగింపు**

**జిల్లా కలెక్టర్**



**జగిత్యాల, అక్షిత బ్యూరో:** ప్రజల సమస్యలను వారి నివాస ప్రాంతాలకు మరింత చేరువలో పరిష్కరించడంతో పాటు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, వేగవంతమైన స్పందనను పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం మండల స్థాయిలోనూ "ప్రజావాణి" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో ..మిగతా 2లో

## నాణ్యమైన విద్య మెరుగైన భోజనం అందించాలి

**మొదటి పేజీ తరువాయి...**

ప్రతిరోజూ విద్యార్థినులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, విద్యార్థినుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని భోజనం తయారీలో నాణ్యమైన సరుకులను వినియోగించాలని, వంటశాల, భోజన ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. విద్యార్థినులతో మాట్లాడి వసతి, భోజనం, తాగునీరు, విద్య, పాఠశాల పరిసరాలు, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, విద్యను ఆయుధంగా చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో బాలికలు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకుని, ధైర్యంగా నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థినులకు తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకుని, తదనగుణంగా ఇప్పటి నుంచే లక్ష్యసాధనకు కష్టపడి చదవాలని తెలిపారు. సరైన మార్గదర్శకత్వం, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల సామర్థ్యానికి అనుగుణంగా బోధన అందిస్తూ, పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థినులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థినులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన అల్పాహారం, భోజనం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. విద్యార్థినుల సౌకర్యాలు, భద్రత, ఆరోగ్య పరిరక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసి వారికి అందుతున్న ఆహారం రుచి, నాణ్యత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మండల స్థాయిలోనూ "ప్రజావాణి"

**మొదటి పేజీ తరువాయి...**

తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో యంఎస్.నం.4, ప్లానింగ్ (వి) డిపార్ట్ మెంట్ తేది. 04.08.26 ప్రకారం, జగిత్యాల జిల్లాలో రేపటి నుంచి అనగా నుంచి ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం లో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇప్పటికే నిర్వహిస్తున్న జిల్లా స్థాయి మరియు రెవెన్యూ డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని, వీటికి అదనంగా ప్రజలకు మరింత అందుబాటులో ఉండేలా మండల స్థాయి ప్రజావాణిని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు.

**ఎంపీడీఓ నోడల్ అధికారిగా బాధ్యతలు**

మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు ప్రజావాణికి తప్పనిసరిగా హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు ప్రారంభించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మండల స్థాయి ప్రజావాణికి ఎంపీడీఓ, తహసీల్దార్, మండల పంచాయతీ అధికారి, మండల వ్యవసాయ అధికారి, ఉద్యానవన అధికారి, పశువైద్యాధికారి, మత్స్యశాఖ అధికారి, మండల విద్యాధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, సీడీపీఓ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, గృహ నిర్మాణ, గ్రామీణ నీటి సరఫరా, రహదారులు--భవనాలు, నీటిపారుదల, భూగర్భ జల, అటవీ, విద్యుత్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత ఇతర మండల స్థాయి అధికారులు హాజరవుతారని తెలిపారు.

జిల్లాలోని ప్రజలు నుంచి ప్రారంభమయ్యే మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# మిల్లులపై కొరవడిన నిఘా?

**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహించాల్సిన అవసరం ఉందనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం రైతుల నుంచి సేకరించే ధాన్యం ప్రజాధనం. ఆ ధాన్యాన్ని మిల్లులకు తరలించిన తర్వాత ఎంత పరిమాణంలో ధాన్యం అందింది? ఎంత మిల్లింగ్ చేశారు? ఎంత బియ్యం ప్రభుత్వానికి అప్పగించారు? ప్రస్తుతం ఎంత స్టాక్ ఉంది? ఎంత సీఎంఆర్ బకాయి ఉంది? అనే వివరాలు మిల్లుల వారీగా ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉంది.

**ధాన్యం ఎక్కడికి వెళ్లింది?**

నిజామాబాద్ జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియకు ప్రతి సీజన్‌లో కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం రైస్ మిల్లులకు తరలించిన తర్వాత దాని నిల్వలు, మిల్లింగ్, సీఎంఆర్ డెలివరీపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది.

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ధాన్యం మళ్లింపు ఆరోపణలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ దర్యాప్తు చేపట్టిన నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలోనూ గత కొన్ని సంవత్సరాల సీఎంఆర్ లావాదేవీలను ఒకసారి పూర్తిగా పరిశీలించాలనే డిమాండ్ పెరుగుతోంది.

**మిల్లుల వారీగా బహిరంగపరచాలి**

జిల్లాలోని ప్రతి రైస్ మిల్లుకు సీజన్ వారీగా కేటాయించిన ధాన్యం వివరాలు, మిల్లర్ ప్రభుత్వానికి అప్పగించాల్సిన సీఎంఆర్ పరిమాణం, ఇప్పటికే అప్పగించిన బియ్యం, మిగిలిన బకాయిలు, గడువు దాటిన మొత్తాలను అధికారులు వెల్లడించాలి.

ధాన్యం కేటాయింపు నుంచి సీఎంఆర్ డెలివరీ వరకు ప్రతి దశలో డిజిటల్ ట్రాకింగ్‌ను పటిష్టం చేయాలి. గోదాముల్లో ఉన్న స్టాక్, మిల్లుల్లో ఉన్న స్టాక్ మధ్య తేడాలు ఉంటే వెంటనే గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.



**'కడ్తా' పేరుతో రైతులకు నష్టం జరగకూడదు**

మరోవైపు ధాన్యం కొనుగోలు సమయంలో 'కడ్తా', తాలు, తేమ, నాణ్యత తదితర కారణాలతో రైతుల నుంచి అదనపు ధాన్యం తీసుకుంటున్నారనే ఆరోపణలు కూడా గతంలో వెలువడ్డాయి. 2026 యాసంగి సీజన్‌లో నిజామాబాద్ జిల్లాలో 'కడ్తా' పేరుతో క్వింటాల్‌కు 5--8 కిలోల వరకు తరుగు తీసుకుంటున్నారనే ఆరోపణలు కూడా వున్నాయి.

ఇలాంటి ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, రైతు నుంచి ఒక్క గింజ కూడా నిబంధనలకు విరుద్ధంగా తీసుకోకుండా చర్యలు తీసుకోవాలి.

**అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు**

ప్రభుత్వ ధాన్యం మిల్లుకు చేరిన తర్వాత దాని భద్రత, మిల్లింగ్, సీఎంఆర్ డెలివరీపై సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలి. కానీ భారీ మొత్తంలో సీఎంఆర్ బకాయిలు పేరుకుపోతే పర్యవేక్షణ వ్యవస్థ ఎక్కడ విఫలమవుతోంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

గతంలో మిల్లులకు కేటాయించిన ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ డెలివరీ వివరాలను ఎప్పటికప్పుడు ఆడిట్ చేసి ఉంటే ఇలాంటి పరిస్థితులు ఏర్పడేవా? అనే అంశంపై కూడా ఉన్నతాధికారులు సమీక్షించాల్సిన అవసరం ఉంది.

**దర్యాప్తు జరిగితే అసలు లెక్క తేలుతుంది**

నిజామాబాద్ జిల్లాలోని రైస్ మిల్లులపై గత ఐదేళ్లు లేదా కనీసం గత మూడు సీజన్లకు సంబంధించిన పూర్తి ఆడిట్ నిర్వహించాలని రైతు సంఘాలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

**మిల్లుల వారీగా కేటాయించిన ధాన్యం ఎంత?**
**మిల్లింగ్ చేసిన ధాన్యం ఎంత?**
**ప్రభుత్వానికి తిరిగి ఇచ్చిన సీఎంఆర్ ఎంత?**
**ప్రస్తుతం బకాయి ఎంత?**
**గోదాముల్లో వాస్తవ నిల్వ ఎంత?**
**ధాన్యం రవాణా వివరాలు ఏమిటి?**
**తూకం, స్టాక్ రిజిస్టర్లు, సీఎంఆర్ రికార్డుల్లో తేడాలున్నాయా?**
**గతంలో గడువు దాటిన బకాయిలపై ఏ చర్యలు తీసుకున్నారు?**
**అనే ప్రశ్నలకు అధికారిక రికార్డుల ఆధారంగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.**

**రైతు ధాన్యం.. ప్రజల సొమ్ము**

రైతు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ఆ ధాన్యం ప్రజలకు చేరాల్సిన బియ్యంగా మారుతుంది. కాబట్టి ప్రభుత్వ ధాన్యం విషయంలో ఏ చిన్న అక్రమాన్నీ ఉపేక్షించకూడదు.

రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ వ్యవహారాలపై దశాబ్ద కాలం ఆడిట్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో, నిజామాబాద్ జిల్లాలో కూడా మిల్లుల వారీగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమాలు ఉంటే బయటపెట్టి, బకాయిలు ఉంటే రికవరీ చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రైస్ మిల్లులపై నిఘా కాగితాలకే పరిమితం కాకుండా.. గోదాముల్లోని ప్రతి బస్తా లెక్క తేలే వరకు కొనసాగాలని రైతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నైపుణ్యంతోనే యువతకు భవిత

**మొదటి పేజీ తరువాయి...**

రంగంతో పాటు మేస్త్రీలు, టైల్స్ పనివారు, ఎలక్ట్రిషియన్లు వంటి వివిధ వృత్తి నిపుణులకు కూడా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.

**యువతకు నైపుణ్యమే భవిష్యత్‌కు బాట**

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల నుంచి యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని మంత్రి అన్నారు. సాధారణంగా రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు వచ్చే ఉద్యోగాలకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని అధిక వేతనాలు పొందేలా యువతను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాల భర్తీ దిశగా ముందుకు సాగుతోందని, ఇప్పటికే సుమారు లక్ష ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. ఇందులో సుమారు 50 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు, వైద్య రంగంలో అవసరాలకు అనుగుణంగా సుమారు 10 వేల నర్సింగ్ ఉద్యోగాలు భర్తీ చేసినట్లు వివరించారు.

**మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా శిక్షణ**

సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న నేపథ్యంలో యువత కూడా కొత్త టెక్నాలజీలను నేర్చుకోవాలని మంత్రి సూచించారు. ఒకప్పుడు వార్తల కోసం పత్రికలపై ఆధారపడగా, తర్వాత టెలివిజన్, ప్రస్తుతం సోషల్ మీడియా ప్రధాన సమాచార వేదికలుగా మారాయని అన్నారు అదేవిధంగా ఆటోమొబైల్ రంగంలో పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి ఎలక్ట్రిక్ వాహనాల దిశగా మార్పు జరుగుతోందని, ఈ మార్పులకు అనుగుణంగా యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

**రూ.4 వేల కోట్లతో 119 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు**

రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.4 వేల కోట్ల వ్యయంతో 119 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో ఉన్న 65 ఐటీఐలను కూడా ఆధునీకరించి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

ఈ కేంద్రాల్లో ఎలక్ట్రిషియన్, వెల్డర్, ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ, రోబోటిక్స్, సిఎన్ సీ మెషిన్ ఆపరేషన్ వంటి ఆధునిక కోర్సుల్లో శిక్షణ అందిస్తామని తెలిపారు. వ్యవసాయ రంగంలోనూ ఆధునిక పద్ధతులు, అగ్రో ప్రాసెసింగ్ వంటి అంశాల్లో శిక్షణ పొందే అవకాశాలు ఉంటాయని చెప్పారు.

**విదేశాల్లోనూ మెరుగైన ఉపాధి అవకాశాలు**

ఆధునిక నైపుణ్యాలతో పాటు విదేశీ భాషలను నేర్చుకుంటే జర్మనీ, జపాన్, యూరప్ తదితర దేశాల్లో కూడా మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని మంత్రి అన్నారు. ఆయా దేశాల్లో ఉద్యోగాలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలతో పాటు జర్మన్, జపనీస్ వంటి భాషల్లో శిక్షణ పొందాలని యువతకు సూచించారు.

ఏటిసి కేంద్రాల్లో శిక్షణ పొందిన యువతకు విదేశాల్లో కూడా ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వచ్చే ఏడాది తాను తిరిగి ఈ ప్రాంతానికి వచ్చే సమయానికి కనీసం 100 మంది యువతకు శిక్షణ అందించి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. జపాన్‌లోనూ నైపుణ్యం కలిగిన ఇంజనీర్లకు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గత పది ఏళ్ల బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని విధాల నిర్లక్ష్యం చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండున్నర సంవత్సరాలలో ఒక్క చిన్న చింతకుంట మండలంలోనే 450 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను చేపట్టినట్టు ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా అనేక కార్యక్రమాలను చేపట్టి దేవరకద్ర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శగా నియోజకవర్గంగా తయారు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రాష్ట్ర ఉపాధి, శిక్షణ సంస్థ డైరెక్టర్ రాజేష్, జాయింట్ డైరెక్టర్ నరేష్, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ సీతారాములు, జిల్లా ఉపాధి కల్పన అధికారి మైత్రి ప్రియ, సిసికుంట తహసిల్దార్ ఎల్లన్న, మహమ్మద్ అల్తాఫ్ అసిస్టెంట్ కమిషనర్ లేబర్, సి.సి. కుంట ఎం.పి.డివ.ఓ అనురాధ, పల్లెమర్రి సర్పంచ్ ఏ. లక్ష్మి, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండల క్రిస్టియన్ కోఆర్డినేటర్‌గా
# బూసనగారి స్వామి నియామకం

**క్రిస్టియన్ సంక్షేమానికి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి - దీపక్ జాన్, కెఎల్ఆర్**



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల రావిరాల గ్రామానికి చెందిన క్రిస్టియన్ కోఆర్డినేటర్ గా బూసన గారి స్వామి నియామకం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ నేతృత్వంలో.. బాధ్యతలు.. మహేశ్వరం మండల క్రిస్టియన్ కోఆర్డినేటర్ గా నియమించిన సందర్భంగా.. బుసన గారి స్వామి మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కేఎల్ఆర్ కి క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కి, మహేశ్వరం నియోజకవర్గం కోఆర్డినేటర్ అరుణ జ్యోతి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ చేతుల



మీదుగా నియామక పత్రం అందుకున్న సందర్భంగా బుసన గారి స్వామి మాట్లాడుతూ... క్రిస్టియన్ మైనార్టీల సమస్యల పరిష్కారానికి హక్కుల పరిరక్షణకు పరిష్కారానికి హక్కుల పరిరక్షణకు గత 15 ఏళ్లుగా నిరంతరం పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు మహేశ్వరం మండల పరిధిలోని క్రిస్టియన్ సమాజానికి సమన్వయం చేయడంతో పాటు క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బాధ్యతను బుసన గారి స్వామి పార్టీ సంక్షేమ పథకాలను కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా తెలియజేశారు. క్రిస్టియన్ సమాజంలోని పేదలు నీరు పేదలు యువత మహిళలు విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను చేరే విధంగా కృషి చేస్తానని బుసన గారి స్వామి తెలిపారు ఈ కార్యక్రమంలో.. డివిజన్ ప్రెసిడెంట్ లో దైరెక్టర్లు బుద్ధం పాండురంగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నారాయణ రెడ్డి, కె రంజిత్ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్కే యాదయ్య కోటగళ్ల రాజుకుమార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సమత ప్రకాష్ ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు నారాయణ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శివ బిఎస్సిని అధ్యక్షులు బి బట్ట రాజు ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ జంగయ్య ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టుపల్లి యాదయ్య కప్పల రాజు సీనియర్ నాయకులు తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి
# నివాళులర్పించిన ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** భారతరత్న, మాజీ ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి 8వ వర్ధంతి సందర్భంగా బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నివాళులర్పించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. అటల్‌జీ గొప్ప రాజనీతిజ్ఞుడే కాకుండా కవి, దార్శనికుడిగా దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. పోఖ్రాన్ అణు పరీక్షలు, సర్వశిక్షా అభియాన్ వంటి చారిత్రాత్మక



నిర్ణయాలతో భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన మహనీయుడని కొనియాడారు. ఆయన చూపిన సుపరిపాలన, దేశభక్తి, ప్రజాసేవా మార్గం నేటి తరానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, తక్కల రమణారెడ్డి, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, పట్టణ బీజేపీ నాయకులు కందుల హరీష్, పొడెల్లి గణేష్, డి. శ్రీనివాస్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల కల్వకుర్తి నియోజకవర్గం
# అధ్యక్షుడిగా పోలే లక్ష్మయ్య నియామకం

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పిఆర్డి కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా పోలె లక్ష్మయ్య నియామకం హైదరాబాద్ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గ నూతన అధ్యక్షుడిగా ఊరుకొండ మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన పోలె లక్ష్మణ్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని ఎన్పిఆర్ డి ఇండియా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్,రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి



మల్లికార్జున్ లు ఆయనకు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో వికలాంగుల హక్కుల పరిరక్షణకు,వారి సంక్షేమం మరియు వికాసానికి లక్ష్మణ్ బాధ్యతాయుతంగా కృషి చేయాలని జాతీయ,రాష్ట్ర నాయకులు ఆకాంక్షించారు.అనంతరం నూతన అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించిన జాతీయ,రాష్ట్ర,జిల్లా కమిటీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వికలాంగుల సమస్యల పరిష్కారానికి,వారి న్యాయమైన హక్కుల సాధనకు నిరంతరం శ్రమిస్తానని,సంస్థ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## జిల్లా ఉత్తమ పారిశుద్ధ్య
# కార్మికురాలికి సన్మానం



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న జనంపల్లి సుశీలమ్మ జిల్లా ఉత్తమ పారిశుద్ధ్య కార్మికురాలుగా ఎంపికైన సందర్భంగా ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులనుండి ప్రతి యేడు ఉత్తములను గుర్తించి ఉత్తమ ఉద్యోగిగా అవార్డులు ఇవ్వడం జరుగుతుందని బీజేపీ సీనియర్ నాయకులు భరత్ భూషణ్ తెలిపారు. ఉత్తమ పారిశుద్ధ్య కార్మికురాలుగా ఎంపికై, జిల్లా కలెక్టర్ నుండి ప్రశంసా పత్రం అందుకోవడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు నెల్లికట్టి శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ రాములు యాదవ్, 233 బూత్ అధ్యక్షులు జనంపల్లి ఏలియా, పాస్టర్ దయకుమార్, మేస్త్రి పసుపుల రాజు, జే.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో పోచమ్మ బోనాలు



**అక్షిత , భీమదేవరపల్లి:** భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ శ్రీ పోచమ్మ దేవాలయం లో శ్రావణ మాసంలో వచ్చే మొదటి ఆదివారం రోజున విశ్వ బ్రహ్మణ ( కమ్మరి , వడ్రంగి , కంచరి , శిల్పి , కంసాలి) పంచదాయ కులస్తులచే అనాదిగా వస్తున్న సాంప్రదాయం తొలి బోనం సమర్పించినారు. ఇట్టి బోనాల ఉత్సవాలకు విశ్వ బ్రాహ్మణ కుల బంధువులను, పెద్దలను ఆహ్వానించి ఎంతో వైభవంగా నిర్వహించుకునే శ్రావణమాస పోచమ్మ బోనాలు. ఈ సందర్భంగా నూతన దేవాలయం నిర్మిస్తూ ఉన్న పోచమ్మ దేవాలయం కు రంగు వేయడం, విద్యుత్ దీపాలను అమర్చడంతో పాటు నీటి సౌకర్యం, క్యూలైన్లు, నిర్మాణ మరమ్మతులు చేయించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. గతంలో కంటే ముందస్తుగా అన్ని పనులు చేయిస్తూ సర్వ సౌకర్యాలు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వ బ్రహ్మణ పెద్దలు గొల్లపల్లి ఏకాంబారచారి, రాంపెల్లి శ్రీనివాసాచారి, చల్లూరి రవి , రాంపెల్లి రాజు , లక్ష్మన్, తాటికొండ పరమేశ్వర్, మధుసూదన్,కన్నూరి రమేష్,,రవీంద్రచారి ,చల్లూరి రామస్వామి, వీరబ్రహ్మం, రాంపెల్లి రాహుల్, తిరుపతి, సత్య నారాయణ, నాగరాజు, సదానందం, రాంపెల్లి భిక్షపతి , ఎగోజు రవీంద్రాచారి, రాజేష్,రంగు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో టీఎన్టీయుసి
# యూనియన్ ఎన్నికలు

**రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ (టిఎన్టియుసి) అధ్యక్షుడు అంజి బాబు**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ఇప్పుడున్న టిఎన్టియుసి, టిఆర్ఎస్కెవిసంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఏకగ్రీవ తీర్మానం చేశామని అధ్యక్షుడు ఎం. అంజిబాబు యాదవ్ తెలిపారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో కార్మిక నాయకులు అవుట అంజయ్య, పొనుగోటి వెంకటేశ్వరరావు, సూర సైదులు, మామ చెన్నయ్య, అక్కనపల్లి పిచ్చయ్య, కొప్పుల మోహన్ రెడ్డి, ఆకులపల్లి వెంకన్న, మేడారం సాగర్, పోలబోని నారాయణ, మండల గోపి, సలికంటి వేణు, పందుల ఏకయ్య, చిలుకూరి లక్ష్మీనారాయణ, గోళ్ళ సుమన్ శ్యామల కృష్ణ బాగా విరుపాక్ష పాల్గొన్నారు.

## ప్రజలకు కొన్నంత అండగా ఎమ్మెల్యే జయ వీర రెడ్డి



**అక్షిత న్యూస్ హాలియా : 16 ఆగస్టు 26:** నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని అనుముల మండలం కొత్తపల్లి గ్రామం మరియు కొరివెన్నెలగూడెం గ్రామాలలో ఇటీవల ప్రమాదంలో గాయపడిన బాధితులను అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా బాధ్యత కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అవసరమైన సమయంలో అన్నగా ఉంటానని బాధితులకు భరోసా కల్పించారు ప్రజా కష్టాల్లో భాగస్వామ్య ఉంటూ ఆపదలో ఉన్న కుటుంబాల అండగా తన బాధ్యతగా భావిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనుముల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కందుల మదన్ రెడ్డి



**అక్షిత న్యూస్ హాలియా 16 ఆగస్టు 2026:** నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఆలియా మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఈరోజు అనుమల మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కందుల మదన్ రెడ్డిని నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయ వీర్ రెడ్డి అధికారికంగా ప్రకటించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లభ రెడ్డి వైస్ చైర్మన్ కళాశాల చంద్రశేఖర్ ఆలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానుచందర్ రెడ్డి రవి నాయక్ లాలు సైదులు రవి, బద్రి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కేఎల్ఐలో పేరుకు పోయిన జమ్ము తొలగించాలి



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామ శివారులో లక్ష్మాపూర్ గ్రామ రైతు వ్యవసాయ పొలాల కు వచ్చే కే ఎల్ ఐ కాల్వలోజమ్ము పేరుకుపోవడంతో ఇటీవల అందులోకి సాగునీరు అధికారులు వదులుతున్నారు. పెద్ద కార్పాముల గ్రామ శివారులో బంగా రెడ్డి మామిడి తోట దగ్గర కాలువలో జమ్ము పేరుకుపోవడంతో కాలువ కనబడకుండా పోయింది. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు రైతుల వ్యవసాయ పొలాలలో పరిశీలించి కే ఎల్ ఐ లో పేరుకుపోయిన,జమ్ము తొలగించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ గ్రామ రైతులు జంగం వెంకటయ్య . ఎల్లమోని నిరంజన్. బాలరాజు అరిగెల రాము. .జంగం శివకుమార్.. గుంటి రాము. పల్లె ముని నిరంజన్. గుంటి లక్ష్మణ్. కోనముని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# వైభవంగా గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 16 :** ఎదులాబాద్ గ్రామంలోని శ్రీ గోదా సమేత మన్నార్ రంగనాయక స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆయన స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో తిలకించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ గోదా రంగనాయక స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఎదులాబాద్ గ్రామంలో సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. శ్రీ గోదా సమేత మన్నార్ రంగనాయక స్వామి ఆలయానికి ఎంతో పురాతనమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని, ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రజలందరినీ ఒక్కతాటిపైకి తీసుకువచ్చేలా భక్తి, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులకు, అర్చకులకు, భక్తులకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించడంతో పాటు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఎదులాబాద్ కాంగ్రెస్ అధ్యక్షులు సామల అమర్, ఘట్కేసర్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, పోచారం అధ్యక్షులు కర్రే రాజేష్, మేడిపల్లి అధ్యక్షులు నక్క తుంగతుర్తి రవి, శామీర్‌పేట్ అధ్యక్షులు నక్క సందీప్ గౌడ్, పీర్జాదిగూడ అధ్యక్షులు బండి శ్రీరాములు గౌడ్, మాజీ ఘట్కేసర్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## 22 నుంచి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర

**టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నిర్ణయం**

**సుబ్లేడులో షోయబుల్లా ఖాన్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభం**

**నియోజకవర్గాల వారీగా కొనసాగనున్న యాత్ర**

**విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖదీర్ శ్రీనివాసరెడ్డి పిలుపు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం ఈనెల 22వ తేదీ నుంచి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (హెచ్ – 2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించినట్లు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్ కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన కమిటీ సమావేశంలో ఈ మేరకు తీర్మానించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా పాదయాత్ర నిర్వహించాలని తలపెట్టినట్లు చెప్పారు. నిజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన జర్నలిస్టు కవి షోయబుల్లా ఖాన్ వర్ధంతిని పురస్కరించుకొని పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలోని అయన విగ్రహం వద్ద నుంచి ఈ పాదయాత్ర ప్రారంభమవుతుందని వివరించారు. సుబ్లేడులో మొదలయ్యే ఈ పాదయాత్ర అక్కడి నుంచి నేరుగా తిరుమలాయపాలెం కూసుమంచి నేలకొండపల్లి మండల కేంద్రాలతో పాటు ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలో కొనసాగుతుందని వివరించారు. ఆయా ప్రాంతాల్లోని జర్నలిస్టులతో కలిసి సాగే ఈ పాదయాత్రకు ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం తెలపాల్సిందిగా కోరారు. ఇళ్ల స్థలాల సాధన కోసం నియోజకవర్గాల వారీగా సాగే ఈ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు.

## పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న దివ్యాంగ బాలిక

**ఆధార్ సమస్యతో పెన్షన్‌కు దూరం.. తల్లి ఆవేదన**

**అధికారులు స్పందించి ఆధార్ కార్డు సదరం సర్టిఫికెట్‌తో పాటు పెన్షన్ మంజూరు చేయాలని**

**సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ కు విజ్ఞప్తి**



**నిర్మల్ అక్షిత బ్యూరో, ఆగస్టు 16:** తానూర్ మండలం ఝరి(బి) గ్రామానికి చెందిన సీడ్లోద్ సావిత్రిబాయి కుమార్తె వైష్ణవి పుట్టుకతోనే దివ్యాంగురాలిగా ఉండి, ఇప్పటివరకు దివ్యాంగుల పెన్షన్ అందక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కుటుంబానికి అండగా ఉన్న భర్త కూడా మృతి చెందడంతో కుమార్తె పోషణ, వైద్య అవసరాల భారమంతా తనపైనే పడిందని సావిత్రిబాయి ఆవేదన వ్యక్తం చేశారు. వైష్ణవికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందాల్సిన ప్రయోజనాలు పొందేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ ఆధార్ కేంద్రంలో వేలిముద్రలు, కంటి గుర్తింపు నమోదు కావడం లేదని సిబ్బంది చెబుతున్నారని ఆమె తెలిపారు. దీంతో ఆధార్‌కు సంబంధించిన సమస్య పరిష్కారం కాకపోవడంతో పెన్షన్ పొందడంలో కూడా ఆటంకం ఏర్పడిందని పేర్కొన్నారు. పుట్టుకతోనే దివ్యాంగురాలైన తన కుమార్తె పరిస్థితిని అధికారులు మానవతా దృక్పథంతో పరిశీలించి, అవసరమైన ఆదర్శ్/దివ్యాంగుల సర్టిఫికెట్ ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు అర్హత మేరకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ను సావిత్రిబాయి విజ్ఞప్తి చేశారు. తనకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో కుమార్తెను పోషించడం కష్టంగా మారిందని, ప్రభుత్వం అందించే పెన్షన్ తమ కుటుంబానికి ఎంతో అండగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. అధికారులు స్పందించి ఆధార్ సమస్యను పరిష్కరించి, దివ్యాంగ ధ్రువీకరణ పత్రం మరియు పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కూడా కోరుతున్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల లక్ష్యంగా గ్రామీణ యువత

# భవిష్యత్‌కు భరోసాగా...

**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో..**

**కల్వకుర్తిలో ఎస్సై కానిస్టేబుల్ కానిస్టేబుల్ ఉచిత శిక్షణ 2వ బ్యాచ్‌కు శ్రీకారం..**



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: కల్వకుర్తి పట్టణ కేంద్రంలో గ్రామీణ ప్రాంత యువతకు ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో అండగా నిలవాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓల్డ్ కృష్ణవేణి జూనియర్ కాలేజ్ బిల్డింగ్ లో నిర్వహిస్తున్న ఎస్సై కానిస్టేబుల్ ఉచిత శిక్షణ 2వ బ్యాచ్‌ను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక విద్యార్థి జీవితంలో ఉద్యోగం ఎంత ముఖ్యమో ప్రతి యువత గుర్తించాలని అన్నారు.ఉద్యోగం సాధించడం అంటే కేవలం నెలవారీ జీతం పొందడం మాత్రమే కాదని.అది ఒక యువకుడి జీవితానికి స్థిరత్వం,కుటుంబానికి ఆర్థిక భరోసా,తల్లిదండ్రులకు సమాజంలో గౌరవం తీసుకువచ్చే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖలో ఉద్యోగాల భర్తీకి అవకాశం కల్పిస్తూ ఎస్సై కానిస్టేబుల్ తదితర విభాగాల్లో మొత్తం 7 వేలకు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేయడం పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు ఒక గొప్ప అవకాశమని తెలిపారు,అవకాశం వచ్చినప్పుడు సిద్ధం కావడం



కాదు అవకాశం రాకముందే సిద్ధంగా ఉండాలి అనే ఉద్దేశంతోనే ఈ ఉచిత శిక్షణను అందిస్తున్నామని అన్నారు ప్రభుత్వం ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ ఇచ్చిన ఈ సమయంలో యువత సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదివి శారీరక దేహ దారుఢ్యంతో పాటు రాత పరీక్షకు కూడా పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని సూచించారు,ఆరు మండలాల్లో మొదటి బ్యాచ్ విజయవంతం.ఇప్పటికే నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎస్సీ కానిస్టేబుల్ ఉచిత శిక్షణ మొదటి బ్యాచ్‌ను విజయవంతంగా పూర్తి చేయడం సంతోషంగా ఉందని,ఆరు మండలాల్లో మొదటి బ్యాచ్ ద్వారా గ్రామీణ యువతకు నాణ్యమైన శిక్షణ,పరీక్షల ద్వారా నిరంతర ప్రాక్టీస్, మార్గదర్శకత్వం అందించామని తెలిపారు,మొదటి బ్యాచ్ ఇచ్చిన అనుభవం, విద్యార్థుల నుంచి వచ్చిన స్పందన ఆధారంగా ఇప్పుడు మరింత మెరుగైన ప్రణాళికతో కల్వకుర్తిలో రెండో బ్యాచ్‌ను ప్రారంభిస్తున్నామని చెప్పారు,గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ ఉన్న ప్రతి యువకుడికి సమానమైన అవకాశం లభించాలన్నదే తన లక్ష్యమని,ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారి ఏ ఒక్క విద్యార్థి కూడా తన ఉద్యోగ కలను వదులు కోకూడదని ప్రతిభ ఉన్న యువతకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించి వారిని ఉద్యోగ సాధన దిశగా నడిపించాలనే ఉద్దేశంతో ఐక్యత ఫౌండేషన్ కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు, యువతకు కేవలం పోలీస్ ఉద్యోగ శిక్షణ మాత్రమే కాకుండా నైపుణ్యాభివృద్ధి,ఉద్యోగ అవకాశాలు, శిక్షణ,మార్గదర్శకత్వం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలన్నదే తన ప్రయత్నమని చెప్పారు,మీ కలను మీరు నమ్మండి మీ సామర్థ్యాన్ని మీరు నిరూపించుకోండి మీ విజయానికి అవసర మైన సహకారం అందించేందుకు మా ఐక్యత ఫౌండేషన్ సేవలు ఎల్లప్పుడూ మీకు అందు బాటులోఉంటాయి అంటూ విద్యార్థులకు భరోసానిచ్చారు.

ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న విద్యార్థులు మాట్లాడుతూ.మా లాంటి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమయ్యే అవకాశం కల్పించడం చాలా గొప్ప విషయం, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి లేకుండా పూర్తిగా ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందిస్తున్నందుకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు.ఈ అవకాశం కల్పించడం మాకు ఎంతో గొప్ప విషయమని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బోజి రెడ్డి,అధ్యాపకులు మోహన్ లాల్,ఫౌండేషన్ సభ్యులు యూసుఫ్ బాబా,గణేష్,శేఖర్ ,శ్రీపతి,శ్రీను లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తీగలగుట్టపల్లి ఆర్ఓబీ పనులను వెంటనే పూర్తిచేయాలి



అక్షిత బ్యూరో కరీంనగర్: కరీంనగర్ లోని తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆర్ఓబీ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజల రవాణా కష్టాలను తీర్చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజేందర్ రావు సూచన మేరకు ఆదివారం 3వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మూల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైల్వే ట్రాక్ సమీపంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మూల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆర్ఓబి నిర్మాణ ప్రాంతంలో ఉన్న సర్వీసు రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని, ఐదు నిమిషాల్లో చేరుకోవాల్సిన గమ్యానికి గంట సమయం పడు తోందని, నిర్మాణ పనులు రోజుకు నాలుగైదు గురు కూలీలతో నత్తనడకన సాగుతున్నాయని మండిపడ్డారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ గతంలో ఎన్నికల ముందే శంకుస్థాపన చేసి వదిలేశారని, మళ్లీ ఎన్నికలు వస్తేనే పూర్తిచేస్తారా అని ప్రశ్నిం చారు. అధికారులు స్పందించి నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, 28 వ డివిజన్ కార్పొరేటర్ బానోతు భాస్కర్ నాయక్, సీనియర్ నాయకులు కాశెట్టి శ్రీనివాస్, మూడవ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రెండవ డివిజన్ అధ్యక్షులు కొలగాని అనిల్, తోట అంజయ్య, ఉమ్మెంతల మనోహర్ రెడ్డి, బానోత్ రాము, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక వైభవాల కలయికగా బోనాల పండుగ

**ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి**




ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 16: బోనాల పండుగ భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక వైభవాల కలయికగా అని ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సాంస్కృతిక వారసత్వానికి బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ప్రశాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యత, భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలని, పండుగ సందర్భంగా ప్రశాంత వాతావరణాన్ని పాటిస్తూ ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. తెలంగాణలో బోనాల పండుగకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని, హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ ఈ పండుగను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. అమ్మవారి కృపతో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆయన కోరుకున్నారు. "అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలి. ప్రజలందరికీ మంచి జరగాలి. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలి" అని ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ

# సుఖసంతోషాలతో ఉండాలి

**మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్**



ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 16 : బోనాల పండుగను పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆషాఢ మాసంలో అమ్మవారిని భక్తితో కొలుస్తూ నిర్వహించే బోనాల పండుగకు తెలంగాణలో ప్రత్యేకమైన విశిష్టత ఉందన్నారు. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రజలంతా అమ్మవారి ఆలయాలను అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించడం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పోచమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలను పీడిస్తున్న కష్టాలు, బాధలు, సమస్యలు తొలగిపోవాలని ఆమె ప్రార్థించారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఉప్పల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలకు ఎల్లప్పుడూ మంచి జరగాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా మహిళలు, యువత, చిన్నారులు, వృద్ధులు అందరూ సంప్రదాయాలను పాటిస్తూ పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని కోరుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మన పండుగల ప్రత్యేకతను కాపాడుకుంటూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. పోచమ్మ తల్లి దీవెనలు ప్రతి ఇంటిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## అనుమానిత వ్యక్తుల సంచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్**



**రాయపర్తి అక్షిత ప్రతినిధి:** మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అనుమానిత వ్యక్తుల సంచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్ కోరారు. గ్యాస్ ఈ-కేవైసీ, కొత్త గ్యాస్ కనెక్షన్లు ఇప్పిస్తామని చెబుతూ కొందరు కొత్త వ్యక్తులు మండలంలో సంచరిస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుతున్నదన్నారు. కొత్త గ్యాస్ కనెక్షన్ కోసం ఫోటో అప్లోడ్ చేయాలని, మెడలో ఉన్న బంగారు ఆభరణాలను పక్కన పెట్టాలని, బంగారం ఉంటే ఉచితంగా గ్యాస్ ఇవ్వబోరని చెప్పి ప్రజలను మోసం చేసి దోపిడీలకు పాల్పడుతున్నట్లు ఫోన్ కాల్స్ వస్తున్నాయని తెలిపారు. అందువల్ల గ్యాస్ ఈ-కేవైసీ, ఆధార్ ఈ-కేవైసీ, రేషన్ కార్డు ఈ-కేవైసీ, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఇంటి రుణాలు, క్రాప్ లోన్లు, సబ్సిడీ రుణాలు ఇప్పిస్తామని గ్రామాలకు వచ్చే అనుమానిత వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించవద్దని ప్రజలకు సూచించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు లేదా అనుమానిత వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే రాయపర్తి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు అనుక్షణం అప్రమత్తంగా ఉండి, మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై ముత్యం రాజేందర్ కోరారు.

## బిజెపి వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్‌గా ఓరుగంటి పురుషోత్తం నియామకం



**కోదాడ అక్షిత ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్ గా ఓరుగంటి పురుషోత్తమును నియామకం ఉత్తర్వులు జారీ చేసినట్లు సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణ వాసి ప్రముఖ వ్యాపారవేత్త బిజెపి పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహించి కోదాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి తోడ్పడుతూ పార్టీలో మంచి గుర్తింపు పొందిన నాయకులు ఓరుగంటి పురుషోత్తంను కొనియాడారు. బిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు . అదే విధంగా బిజెపి నాయకులు కార్యకర్తలు వ్యాపారవేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ పురుషోత్తంకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఓరుగంటి పురుషోత్తం మాట్లాడుతూ నన్ను నమ్మి బిజెపి పార్టీ వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అందరికీ అందుబాటులో ఉంటూ వాణిజ్య సెల్ తరఫున ఎటువంటి సమస్యలున్న పరిష్కారం కొరకు నిరంతరం పని చేస్తానని తెలియజేశారు నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి కి, రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి అదేవిధంగా రాష్ట్ర , జిల్లా, కోదాడ పట్టణ నాయకులకు కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# అర్హులైన మహిళలకు పెన్షన్ ఇవ్వాలి

**ఒంటరి మహిళా పెన్షన్ దరఖాస్తు దారులకు ధృవీకరణ పత్రాలు వెంటనే ఇవ్వాలి**

**బిఆర్ఎస్ పట్టణ కమిటీ**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో ఒంటరి మహిళా పెన్షన్‌కు అర్హులైన దరఖాస్తుదారులకు తహశీల్దార్ ధృవీకరణ పత్రాలు జారీ చేయకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిఆర్ఎస్ పట్టణ కమిటీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఒంటరి మహిళా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న అనేక మంది మహిళలకు అవసరమైన తహశీల్దార్ ధృవీకరణ పత్రాలు అందకపోవడంతో తమ దరఖాస్తుల పరిస్థితి ఏమిటో తెలియక అయోమయానికి గురవుతున్నారన్నారు.

భర్తను కోల్పోయిన లేదా కుటుంబానికి దూరంగా ఒంటరిగా జీవిస్తున్న మహిళలకు ప్రభుత్వ పెన్షన్ ఎంతో కీలకమైన ఆర్థిక సహాయమని, అధికారుల నిర్లక్ష్యం లేదా ధృవీకరణ ప్రక్రియలో జాప్యం కారణంగా అర్హులైన మహిళలు సంక్షేమ పథకానికి దూరం కాకూడదన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని సంబంధిత తహశీల్దార్లకు నల్లగొండ జిల్లా కలెక్టర్ వెంటనే ఆదేశాలు జారీ చేసి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ఒంటరి మహిళలకు ధృవీకరణ పత్రాలను తక్షణమే జారీ చేయించాలని బిఆర్ఎస్ పట్టణ కమిటీ డిమాండ్ చేసింది.

అలాగే అర్హత కలిగిన ప్రతి ఒంటరి మహిళకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్ అందేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే బాధిత మహిళల తరఫున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్ ఖాన్, కౌన్సిలర్లు, నాయకులు పెద్ది శ్రీనివాస్ గౌడ్, పద్మశెట్టి లక్ష్మికోటేశ్వర రావు, తీరంశెట్టి సీతాకోటేశ్వర రావు, పునాతి లక్ష్మీనారాయణ, దీపికవిజయ్, జానకమ్మ దుర్గాప్రసాద్, లావుడి అరుణ సుధాకర్, సందేషి రజిని అంజన్ రాజు, మగ్రి అంజిబాబు, తిరుమలగిరి వజ్రం, వడ్డేపల్లి శ్రీనివాస్, జన్నపాల సునీత కిరణ్, యగ్రమల్ల దినేష్, గంగుల బిక్షం యాదవ్, భూక్య రాంబాబు, ఆయిల వెంకన్న, ఎనుగంటి తిరుపతయ్యానాయుడు, వల్లపట్ల వినోద్, కందగట్ల అశోక్, పందిరి వేణు, నునే రవికుమార్, కంచరకుంట్ల దయాకర్ రెడ్డి,నేరెళ్ళ శివ ఉన్నారు.

## శ్రీ సత్య సాయి సేవ సమితి బడంగ్ పేట భజనమండలి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** ముఖ్య అతిథిగా పాల్గొన్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ కడ్తాల్ మండలం గడ్డమీద తండ గ్రామపంచాయతీ వెలుగురాళ్ల తండా శ్రీ సత్యసాయి సేవా సంస్థ వనస్థలిపురం సహకారంతో బడంగ్ పేట భజన మండలి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా కడ్తాల్ మాజీ జడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ వెలుగు రాళ్ల తండాలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం. ప్రముఖ వైద్యులు





స్థానిక సర్పంచ్ చిట్టి రమేష్ నాయక్ తోలి గ్రామస్థులకు బి.పి. షుగర్. ఉచిత కంటి పరీక్షలు.ఉచితంగా మెడిసిన్ అందించడం జరిగిందని. ప్రస్తుత కాలంలో నకిలీ,కల్తీ ఆహార పదార్థాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రతిరోజూ తగినంత మంచినీరు తీసుకోవడంతో పాటు ఆకుకూరలు,కూరగాయలను ఉడికించి తీసుకోవాలని, సమతుల్య ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలనిసూచించారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. సమాజ సేవలో శ్రీ సత్యసాయి సేవాసమితి బడంగ్ పేట భజన మండలి నిరుపేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని తమ రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రియా రమేష్ నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ శ్వేత భూనాథ్ నాయక్ . నాయకులు సరియా నాయక్ అమ్రియా నాయక్ రవి గోపాల్ ఫుల్ సింగ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## భగ్న విప్లవ ప్రేమికుడు రాయల చంద్రశేఖర్ మృతిపై

# సమగ్ర విచారణకు డిమాండ్

### సహచరులు, బంధుమిత్రుల స్మృతులతో పుస్తకావిష్కరణ సభ

### మాస్‌లైన్ పార్టీ వైఖరిపై తీవ్ర విమర్శలు




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** విప్లవోద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసిన రాయల చంద్రశేఖర్ జీవితం ఆయన మృతి చివరి రోజుల్లో ఎదుర్కొన్న పరిస్థితులపై సమగ్రంగా చర్చిస్తూ ఓ భగ్న విప్లవ ప్రేమికుడు రాయల చంద్రశేఖర్ పుస్తకావిష్కరణ సభ ఆదివారం ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగింది. చంద్రశేఖర్ సహచరులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో పాటు వివిధ విప్లవ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన కేంద్ర రాష్ట్ర స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన జీవితం ఉద్యమ ప్రస్థానం మృతి చుట్టూ నెలకొన్న సందేహాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.చంద్రశేఖర్ మృతిని కేవలం వ్యక్తిగత విషాదంగా చూడకుండా ఆయన సుదీర్ఘ విప్లవ ప్రస్థానం ఉద్యమంలో ఎదుర్కొన్న ఒత్తిళ్లు చివరి దశలో చోటుచేసుకున్న పరిణామాలపై లోతైన సమీక్ష అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.

**మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయి**

సభలో మాట్లాడిన పలువురు నాయకులు రాయల చంద్రశేఖర్ మృతిపై ఇప్పటికీ అనేక ప్రశ్నలు,శ్రీ అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన మృతి వెనుక వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలంటే సమగ్ర విచారణ అవసరమని డిమాండ్ చేశారు.ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులుపీ. ప్రసాద్ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఏడు ప్రాంతాల్లో తిరుగుతూ విప్లవోద్యమంలో పనిచేశారని ఆయన మృతిపై మైక్రో మ్యాక్రో స్థాయిల్లోనూ విచారణ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయన ఉద్యమ జీవితంలోని వివిధ దశలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు.

**“శ్రీ50 ఏళ్ల విప్లవోద్యమంలో డీ-క్లాసిఫికేషన్ జీవితం**

సతీష్ చందర్ మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ దాదాపు 50 సంవత్సరాల విప్లవోద్యమ జీవితాన్ని కొనసాగించారని, డీ–క్లాసిఫికేషన్ జీవితం గడిపిన వ్యక్తిగా ఆయన ప్రస్థానాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒక వ్యక్తిని బలహీనమైన పరిస్థితులకు నెట్టివేసే పరిస్థితులకు ఎవరు కారణమయ్యారనే అంశాన్ని కూడా సమీక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

చంద్రశేఖర్ చివరి దశలో ఎదుర్కొన్న మానసిక పరిస్థితులపై కార్యక్రమంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను ప్రదర్శించారు. మాస్‌లైన్ పార్టీతో ఆయనకు ఏర్పడిన విభేదాలు ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు ఆయనను మానసికంగా కృంగదీసిన పరిస్థితులపై ప్రజెంటేషన్‌లో వివరించినట్లు సభ నిర్వాహకులు తెలిపారు.రాయల చంద్రశేఖర్ సహచరి రాయల విమల మాట్లాడుతూ తనపై తన భర్తపై వివిధ రకాలుగా నేరస్తులుగా ముద్ర వేసే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. తమ కుటుంబం ఎదుర్కొన్న పరిస్థితులను చంద్రశేఖర్ చివరి రోజుల్లో చోటుచేసుకున్న పరిణామాలను సమాజం ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

**కమ్యూనిస్టులంతా ఒక్కటై ఆలోచించాలి**

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ మృతి విచారించదగినదని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి చెందిన వారంతా విభేదాలను పక్కనపెట్టి ఒకటై ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు. రానున్న కాలమంతా కమ్యూనిస్టులు దేనని పిడిఎస్ఈ నుండి వచ్చిన ఎందరో పెద్దపెద్ద పదవులకు ఉద్యోగాలకు నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు.సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రశేఖర్ మరణించిన నాటి నుంచి అనేక రకాల అపోహలు ప్రచారంలో ఉన్నాయని అన్నారు. సభలో విడుదల చేసిన ఆడియో ద్వారా ఈ వ్యవహారానికి సంబంధించి కొన్ని అంశాలు స్పష్టమయ్యాయని పేర్కొన్నారు. వాస్తవాలను నిర్ధారించేందుకు సమగ్ర పరిశీలన జరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పాల్ సృజన అజయ్ మనోజ్ బృందం అనేక విప్లవ గేయాల ఆలపించారు.

ఈ కార్యక్రమంలో ఉపన్యాసించిన వారు సిపిఐ పార్టీకి చెందిన భాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఎం కు చెందిన బొంతు రాంబాబు ఐఎఫ్టియు జాతి నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు మహిళా సంఘం నాయకురాలు పోటు కళావతి. పిఓడబ్ల్యు నాయకురాలు ఝాన్సీ గౌరీ పశ్య పద్మ, పీవీ శ్రీనివాసరావు( సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్). కే వై రామచంద్రరావు

న్యూ డెమోక్రసీ నాయకులు గౌని ఐలయ్య, బండారు ఐలయ్య, ప్రముఖ కవి జీవన్ సార్ తదితరులు పాల్గొనగా ఈ కార్యక్రమానికి రాయల చంద్రశేఖర్ అభిమానులు భక్త రామదాసు కళాక్షేత్రం లో పెద్ద ఎత్తున చేరుకోగా ఆయనకు ఘనమైన నివాళులర్పించారు.

# గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులపై దాడి దుర్మార్గం

### బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి

### యుఎస్ఎఫ్ఐ పిడిఎస్ యు జీవీఎస్ విద్యార్థి సంఘాలు డిమాండ్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల (ట్రైబల్ వెల్ఫేర్) పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సుమారు 15 మంది విద్యార్థులపై సీనియర్ విద్యార్థులు మద్యం మత్తులో దాడికి పాల్పడటం అత్యంత విచారకరం ఖండనీయం.

ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు జి మస్తాన్ జీవీఎస్ విద్యార్థి సంఘం నాయకులు బాలాజీ నాయక్ లు మాట్లాడుతూ సీనియర్ల వేధింపులు దాడులు తాళలేక భయంతో 10వ తరగతి విద్యార్థులు రాత్రంతా సమీపంలోని అడవిలో తలదాచుకోవాల్సి రావడం పాఠశాల యాజమాన్య నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. గురుకులంలో విద్యార్థులకు కనీస రక్షణ లేకుండా పోయిందని మద్యం మత్తులో దాడులు జరుగుతున్నా వార్డెన్ ప్రిన్సిపాల్ పర్యవేక్షణ లోపించడం సిగ్గుచేటు.

ఈ ఘోర ఉదంతాన్ని నిరసిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యంతో యుఎస్ఎఫ్ఐ పిడిఎస్ యు జీవీఎస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు.

విద్యార్థులపై దాడికి పాల్పడిన బాధ్యులపై మరియు నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల అధికారులపై సమగ్ర విచారణ జరిపించాలి.మద్యం సేవిస్తూ దాడులకు తెగబడిన వారిపై విధి నిర్వహణలో విఫలమైన వార్డెన్ ప్రిన్సిపాల్ బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.గురుకులంలో చదువుకుంటున్న విద్యార్థులకు పూర్తిస్థాయి భద్రత కల్పించాలి.దాడికి గురై తీవ్ర భయాందోళనకు గురైన 10వ తరగతి విద్యార్థులకు తగిన ధైర్యం చెప్పి ప్రత్యేక వైద్యం కౌన్సెలింగ్ అందించాలి.పాఠశాలలో విద్యార్థుల భద్రతపై స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు మరియు బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు మా పోరాటం ఆగదని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు.

## పిఆర్ఆర్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కడియం శ్రీహరి



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం, చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో పాగల రఘోత్తం రెడ్డి నూతనంగా నిర్మాణం చేసిన పి ఆర్ ఆర్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ని స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి . ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రజలకు అందుబాటులోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తమ ఆహ్వానాన్ని మన్నించి హాజరైన సందర్భంగా ఎమ్మెల్యేలను ప్రత్యకంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శిథిలావస్థలో కంచన్‌పల్లి పంచాయతీ భవనం



**మెదక్ జిల్లా. కౌడిపల్లి: ఆగస్టు 16 ( అక్షిత న్యూస్):** .కౌడిపల్లి: మండలంలోని కంచన్‌పల్లి గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. ఎన్నో ఏళ్లుగా భవనానికి సరైన మరమ్మతులు చేపట్టకపోవడంతో గోడలు, పైకప్పు బలహీనంగా మారాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు భవనం పైకప్పు పెచ్చులు ఊడిపడి కింద పడుతున్నాయి. గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బంది విధులు నిర్వహించడంతో పాటు వివిధ పనుల కోసం గ్రామస్తులు నిత్యం కార్యాలయానికి వస్తుంటారు. ఈ క్రమంలో పైకప్పు పెచ్చులు ఊడిపడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని సిబ్బంది, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు పెచ్చులు ఊడిపడినప్పటికీ అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు.

వర్షాకాలంలో భవనం మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారులు తక్షణమే పంచాయతీ భవనాన్ని పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరకముందే మరమ్మతులు చేయడంతో పాటు అవసరమైతే నూతన భవనం నిర్మించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి సిబ్బంది, ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పాపన్న గౌడ్ జయంతిని విజయవంతం చేయాలి: మల్లేష్ గౌడ్



**మెదక్ జిల్లా.నర్సాపూర్ ఆగస్టు16. ( అక్షిత న్యూస్):** 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గౌడ్ సంఘం నాయకుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ తెలిపారు. నర్సాపూర్--సంగారెడ్డి రహదారి పక్కన ఉన్న పాపన్న గౌడ్ విగ్రహం వద్ద వేడుకలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పాపన్న గౌడ్ విగ్రహానికి వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం జయంతి వేడుకల్లో గౌడ్ సోదరులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మల్లేష్ గౌడ్ పిలుపునిచ్చారు. జయంతి కార్యక్రమానికి గౌడ్ సంఘాల నాయకులు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## కొడిపల్లిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**కొడిపల్లి, ఆగస్టు 17 ( అక్షిత న్యూస్):** మండలంలోని వెంకట్రావుపేట 33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ట్రాన్స్‌కో ఏఈ శాంతికుమార్ తెలిపారు. విద్యుత్ లైన్ల నిర్వహణ, మరమ్మతు పనుల కారణంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విద్యుత్ అంతరాయం కారణంగా రాజీపేట, మహమ్మద్‌నగర్, కంచన్‌పల్లి, వెంకట్రావుపేట సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని అధికారులు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, విద్యుత్ వినియోగదారులు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ లైన్ల నిర్వహణ, మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు. నిర్వహణ పనులు జరుగుతున్న సమయంలో ప్రజలు విద్యుత్ లైన్లు, స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యుత్ శాఖ సిబ్బందికి వినియోగదారులు సహకరించాలని ట్రాన్స్‌కో అధికారులు కోరారు.

## అంబేద్కర్ అభయహస్తం హామీలను వెంటనే అమలు చేయాలి..

**ఈ నెల 25న చలో కోదాడ బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**హామీలు నెరవేర్చే వరకు పోరాటం**

**ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు పిలుపు**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వం ఎన్నికల్లో దళితులకు ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న కోదాడ వర్తక సంఘం ప్రాంగణంలో చలో కోదాడ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడి సాధించుకున్నప్పటికీ, దళితుల సంక్షేమానికి ఇచ్చిన హామీలు నెరవేరడం లేదన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం దళిత కుటుంబాలకు 'అంబేద్కర్ అభయహస్తం' కింద రూ. 12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, అసైన్డ్ భూములపై అమ్ముకునే హక్కు కల్పిస్తూ వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే భూమి లేని దళితులకు భూమి, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యకు సహాయం, ప్రతి మండలంలో గురుకులాల ఏర్పాటును పూర్తి చేయాలన్నారు. హామీలను నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్గూరి హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొల్లెపోగు స్వామి, కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్,యమ్. యస్. యఫ్ నాయకులు పిడమర్తి బాబురావు,ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఏర్పుల చిన్ని, బేడా బుడగ జంగాల అధ్యక్షులు ముత్తయ్య, రాజేష్,వంశీ,ప్రతాప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభను జయప్రదం చేయండి

**చేపూరి కొండలు ఏబిఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి**

**ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభల గోహోండ పత్రిక విడుదల**




**చిలుకూరు ఆగస్టు 16 (అక్షిత న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో పూర్తిగా విఫలమైందని, భవిష్యత్తులో నేటి యువత చేతిలో బిజెపికి గోర పరాభవం తప్పదని లిఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు హెచ్చరించారు

విద్య, వైద్యం ప్రైవేటీకరణను, కార్పొరేటి కరణను వ్యతిరేకిస్తూ, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, సబ్బండ వర్గాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 8,9,10 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు పిలుపునిచ్చారు.

ఈ మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను చిలుకూరు మండలం బేతవోలు గ్రామం సిపిఐ కార్యాలయం లో ఏఐవైఎఫ్ చిలుకూరు మండల నాయకులతో కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ 2014 ఎన్నికలకు ముందు తమకు అధికారం కేటాయిస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలను సృష్టిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ వ్యక్తులకు ధారా దత్తం చేసిందని విమర్శించారు. దేశ అభివృద్ధి అంటే కొద్దిమంది సంపద పెరగడం కాదని, ప్రజలందరికీ సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలు, శాస్త్రీయ దృక్పథం బలపడటమే నిజమైన అభివృద్ధి అని వారు ఉద్ఘటించారు. ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ప్రభుత్వ రంగాన్ని కాపాడడం, ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయడం, విద్య, వైద్యాన్ని హక్కులుగా అమలు చేయడం, రైతు, కార్మిక, యువజన ప్రయోజనాలను కాపాడే ప్రజా విధానాలను అవలంబించడం ప్రతి ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యతన్నారు . ప్రజలు ప్రశ్నిస్తే వారిని అణచివేయడం కాదని , వారి సమస్యలను పరిష్కరించడమే ప్రజాస్వామ్య పాలన లక్షణం అని వారు అన్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరిగే ాక్ఖీ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల్లో ఉపాధి, విద్య, వైద్యం, ప్రజాస్వామ్య హక్కులు, యువజన సమస్యలు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని వారు తెలిపారు. యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ చిలుకూరు మండలం ప్రధాన కార్యదర్శి కడారు మధు ఉపాధ్యక్షుడు ముస్కూల శ్రీనివాసరెడ్డి, బాలేబోయిన మహేష్, బెజవాడ సతీష్, పిల్లుట్ల రవి, నెమ్మది గురుస్వామి, షేక్ నాగుల్ మీరా, కాసాని అంజిబాబు తదితరులు పాల్గొన్నారు,

## మానేరు డ్యాం వద్ద ఘనంగా గంగమ్మ బోనాల జాతర

**ముఖ్య అతిథిగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ పట్టణ గంగపుత్ర (బెస్త) సంఘం ఆధ్వర్యంలో మానేరు డ్యాం వద్ద గంగమ్మ తల్లికి బోనాల జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ పవిత్ర గంగమ్మ బోనాల జాతరకు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి దివ్య ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం ప్రతినిధులు మేయర్ కొలగాని శ్రీనివాస్ ని సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మేయర్ ఆకాంక్షించారు. గంగమ్మ బోనాల జాతర సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించగా, మానేరు డ్యాం పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీ పెద్దపల్లి శ్రీలేఖ జితేందర్, నాంపల్లి రేణుక శ్రీనివాస్ కో-ఆప్షన్ సభ్యులు బల్వీర్ సింగ్, పట్టణ గంగపుత్ర సంఘం నగర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నాగుల రాజారాం, కోశాధికారి గడప నర్సింహస్వామి, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, ఇతర కార్యవర్గ సభ్యులు, గంగపుత్ర సంఘం ప్రతినిధులు మరియు పెద్ద ఎత్తున భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో సాగునీటి కొరతకు అవకాశం...

**జూరాల నీటిని పొదుపుగా వినియోగించాలి**

**వరికి బదులుగా తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలి**

**నీటిపారుదలశాఖ పర్యవేక్షక ఇంజనీర్ డి.కేశవరావు**



**గద్వాల అక్షిత న్యూస్:** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు నీటి ప్రవాహం తగ్గుతున్న నేపథ్యంలో రైతులు తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని నీటిపారుదల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ డి.కేశవరావు అన్నారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు నీటి ప్రవాహం తగ్గుతున్న నేపథ్యంలో పర్యవేక్షక ఇంజనీర్ డి.కేశవరావు ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ అధికారులు,కార్యనిర్వాహక ఇంజనీర్లతో ఆదివారం సమావేశం నిర్వహించారు. రైతుల పంటల అవసరాలు,అందుబాటులో ఉన్న నీటి పరిస్థితిపై సమీక్షించారు.

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రానున్న రోజుల్లో సాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. రైతులు తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని,అధిక నీరు అవసరమయ్యే వరి సాగు చేయవద్దని సూచించారు. జూరాల ప్రాజెక్టుకు నీటి ప్రవాహం తగ్గిన వెంటనే ముందస్తు చర్యగా కాలువలను మూసివేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నీటి ప్రవాహాన్ని అంచనా వేసి సాగునీటిని క్రమపద్ధతిలో విడుదల చేస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో అందుబాటులో ఉన్న నీరు ఆయకట్టు పరిధిలోని గ్రామాలు,మండలాల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. రైతులు సాగునీటిని అవసరానికి అనుగుణంగా పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో జూరాలకు సరిపడా నీటి ప్రవాహం వచ్చినట్లయితే అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించి కాలువలకు సాగునీటి విడుదలపై తదుపరి చర్యలు తీసుకుంటామని పర్యవేక్షక ఇంజనీర్ డి. కేశవరావు తెలిపారు. ఈ సమావేశంలో ఇంజినీర్లు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.